గులాబీజెండా ఎగురవేయాలి



ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

- ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

నవాబ్‌పేట, మార్చి 6 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరులో మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శ్రీనివాస్‌రెడ్డికి ఎంపీ టికెట్ ఖరారైన సందర్భంగా నవాబ్‌పేట మండల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హైదరాబాద్‌కు తరలివెళ్లి ఎంపీ నివాసంలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ నాయకులంతా సమిష్టిగా పనిచేసి మెజార్టీ అందించాలని కోరారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఎంపీపీ అనంతయ్య, సింగిల్‌విండో చైర్మన్ నర్సిములు, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తాహేర్, మాజీ ఎంపీపీ శీనయ్య, మాజీ సర్పంచులు గోపాల్‌గౌడ్, యాదయ్యాయాదవ్, నర్సింహానాయక్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, చెన్నయ్య, ప్రతాప్, రఘు, వినోద్‌రావు, కృష్ణయ్య, నర్సిములు, కృష్ణగౌడ్, రాజానాయక్, అంజయ్య, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

సాయుధ పోలీసు బలగాల ఇన్‌స్పెక్టర్లతో ఎస్పీ యోగేష్‌గౌతమ్, ఏఎస్పీ నాగేంద్రుడు

నారాయణపేట, మార్చి 6 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం కేంద్ర సాయుధ పోలీసు బలగాలు నారాయణపేటకు చేరుకున్నాయి. సాయుధ పోలీసు బలగాల ఇన్‌స్పెక్టర్లు భూపాల్‌సింగ్, కేసరిసింగ్, ఎస్సై రాజేంద్రపాల్ ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. పోలీసులకు సహాయంగా కేంద్ర సాయుధ పోలీసు బలగాలు సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తారని చెప్పారు. చెక్‌పోస్టుల వద్ద నిఘా ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ నాగేంద్రుడు పాల్గొన్నారు.

సర్కారు బడులపై పర్యవేక్షణ కరువు

ధన్వాడ, మార్చి 6 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ కొరవడడంతో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంలేదనే విమర్శలు వస్తున్నాయి. మరికల్, ధన్వాడ, కోస్గి మండలాలకు ఒకే ఎంఈవో ఉండడమే దీనికి కారణమని తెలుస్తున్నది. ఉన్న ఒక్క ఎంఈవో మహబూబ్‌నగర్‌కు బదిలీ కావడంతో పాఠశాలలపై పర్యవేక్షణ పూర్తిగా లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదేళ్లుగా మూడు మండలాలకు ఒకే ఎంఈవో ఉండగా ప్రస్తుతం ఆయన బదిలీ కావడంతో టీచర్ల పనితీరు సరిగ్గాలేదని విమర్శలు వస్తున్నాయి. అధికారులు స్పందించి ఎంఈవోలను నియమించాలన్నారు.

Notice to the respondent of the day fixed for THE HEARING OF THE PETITION
IN THE COURT OF DISTRICT JUDGE
AT : MAHABUBNAGAR
I.A.No. 1399 of 2022
IN
C.F.R.No. 2431 of 2022
In
A.S.No. of 2022
(Unregistered A.S.)
Between:
Kamalkanth ...Petitioner/Appellant
AND
K.Galanna Goud & Others
...Respondents/Respondents.
To,
Respondent No.3 :
M. Shankaramma W/o Jagadeesh, age: 47 years, Occ: House hold, R/o H.No. 2-72, Badepally village of Jadcherla Mandal, Mahabubnagar District.
WHEREAS the above Named Petitioner/Appellant has made an Application to this Court.
YOU are hereby wanted to appear in this Court in Person or by a pleader duty instructed on the 22nd day March of 2024 at 10-30 AM to Show Cause with regard to the Application, failing which the said Application will be heard and determined exparty.
// By order of the court //
K. ANAD RAO B.Com., LL.B.,
ADVOCATE , # 1-2-123/3/C, Station Road
Mahabubnagar. Cell: 9441016518

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT JADCHERLA
O.S.No. 97 of 2022
Between:
Smt. Chiluka Rekha ... Plaintiff
AND
Lingampally Gopal Reddy & Others ...Defendants
To
1. Lingampally Gopal Reddy S/o Deva Reddy @ Devaiah, age: 76 years, Occ: Agril., R/o H.No. 1-79, Burugupally (V), Jadcherla M), Mahabubnagar Dist. (D1)
2. L. VijayaBhaskar Reddy S/o Gopal Reddy, age: 59 years, Occ: Agril., R/o H.No. 1-79, Burugupally (V), Jadcherla M), Mahabubnagar Dist., (D3)
3. L. Venkat Ram Reddy S/o Gopal Reddy, age: 49 years, Occ: Agril., R/o H.No. 1-79, Burugupally (V), Jadcherla M), Mahabubnagar Dist., (D8)
...Defendants No.1, 3, 8
NOTICE
Whereas, the above-named plaintiff filed the above suit for partition and separate possession and claiming her share in the suit lands and in which you are arrayed as D1 to D3 & D8. In the suit, you are intentionally avoiding to receive the suit summons from the court. The above suit stands posted on 22-03-2024 for your appearance before the Hon'ble Court. You are informed to appear on 22-03-2024 at 10:30 am before the said Hon'ble court either in person or through council, failing which the matter will be decided in your absence as per law.
"By the order of the Hon'ble Court"
B. YADI REDDY, B.Com, LL.B
Advocate & Notary, (Appointed by Govt. of A.P.)
GOMS. No:2560/2011 of AP. INDIA
HNo:1-48, Gandhi Nagar, Jadcherla,
Dist. Mahabubnagar-509301. Cell: 9440424678

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT JADCHERLA
O.S.NO. 279 OF 2021
Between:
Mujahed Ali Qureshi and another
...Petitioners/Plaintiffs
And
S. Ram Kumar and others
...Respondents/Defendants
NOTICE THROUGH PAPER PUBLICATION
To,
1) S. Ram Kumar S/o S. Jagdeswar Reddy, age: 47 years, Occ: Private employee,
2) S.Kavitha W/o S. Ram Kumar, age 43: years Occ: Private Employee, both are R/o. H.No. HIG-15, Housing board colony, Appanapally, Mahabubnagar.
Whereas the above mentioned petitioners/Plaintiffs are filed the above suit for declaration of title and consequential Injunction, before the Hon'ble Court, against the defendants to declare them as absolute owners of the suit lands and consequently injunction against the defendants, their men, agents, workmen, and any person claiming through or under them be perpetually restrained from interfering with the peaceful possession and enjoyments of the plaintiffs over the suit schedule property.
You are hereby directed to appear before the Hon'ble court on 20-03-2024 at 10.30 AM before the Hon'ble Court of Prl. Junior civil Judge at Jadcherla, personally to answer the claims of the petitioners in respect of the subject suit schedule property, otherwise the matter will be decided in your absence in accordance with law.
// BY ORDER OF COURT//
MD. SHUJATH ALI, Advocate
5-226/C, Bhavani Nagar X Road, Jadcherla, Mahabubnagar Dist. Cell No. 9703232541

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ Old Name : MOHAMMED JUNEID S/o KHAJA PASHA, New Name : MOHAMMED JUNAID S/o MOHAMMED KHAJA PASHA, Passport No: H7050329 , R/o 6-1-81/3/B/2 Ganesh Nagar Street, MAHABUBNAGAR.
NT-MBNR

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మోసగించడం 'కాంగ్రెస్' నైజం

- అబద్ధాలకోరు సీఎం రేవంత్‌రెడ్డి
- నాడు కేసులు పెట్టి.. నేడు ప్రజలపై భారమా?
- ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలుపై బీఆర్ఎస్ నేతల ఫైర్

మహబూబ్‌నగర్ టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

భూత్పూర్, మార్చి 6 : ప్రజలను మోసగించడం కాంగ్రెస్ పార్టీ నైజమని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలతో ప్రజలను నట్టేట ముంచిందన్నారు. డిసెంబర్ 9 తర్వాత రైతుబంధు రూ.15వేలు, రుణమాఫీ రూ.2లక్షలు చేస్తామని చెప్పి, వంద రోజులైనా ఇంత వరకు దాని ఊసే ఎత్తడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం పార్టీ ఘోర వైఫల్యాన్ని చూస్తుందన్నారు. మోదీ కాబోయే ప్రధానమంత్రి అని అంటున్నారు.. అయితే రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాడా? లేక బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తాడా? అని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక దాదాపు మూడింతల బిల్లు పెంచి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కుంగిన పిల్లర్లను కాంట్రాక్టర్ ఎల్‌అండ్‌టీ సంస్థ చూసుకుంటుందని హితవు పలికారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన తుమ్మిళ్ల ప్రాజెక్టు పూర్తిగా కొట్టుకపోయిన విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచులు నారాయణగౌడ్, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉచితంగా క్రమబద్ధీకరించాలి..

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 6 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను క్రమబద్ధీకరించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ కేసీ నర్సింహులు, కౌన్సిలర్ కట్టా రవికిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని న్యూటౌన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశమై మాట్లాడారు. భూముల క్రమబద్ధీకరణ పథకం పేరిట ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2.59 లక్షల పేద కుటుంబాలపై భారం మోపుతున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో ముడా మాజీ చైర్మన్ వెంకన్న, కౌన్సిలర్ వేదావత్ రాము, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, పాల సతీశ్, కిషన్ పవర్, సుదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫీజు లేకుండా కొనసాగించాలి..

నారాయణపేట, మార్చి 6 : ఎలాంటి ఫీజు వసూలు చేయకుండా ఎల్ఆర్ఎస్‌ను కొనసాగించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గందె చంద్రకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను తీసివేస్తామని చెప్పిన నేటి మంత్రులు ప్రజల ముక్కుపిండి డబ్బులు వసూలు చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు. సమావేశంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ జగదీశ్, మండల అధ్యక్షుడు రాములు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లు ఉచితంగా చేయాలి..

మూసాపేట, మార్చి 6 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్, జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్ డిమాండ్ చేశారు. బుధవారం మూసాపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని చెప్పి ఇప్పుడు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచులు చంద్రశేఖర్, శేఖర్, ఎంపీటీసీ ఆంజనేయులు, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ జమీర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నారాయణపేట : మాట్లాడుతున్న నాయకులు

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్

నారాయణపేట టౌన్, మార్చి 6 : వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్ అన్నారు. బుధవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో మున్సిపల్ కమిషనర్లు, సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. మున్సిపాలిటీలలో ఆస్తిపన్ను వసూలు చేయాలని, విశ్వకర్మ పథకం కింద వచ్చిన దరఖాస్తుల వివరాలు పంపాలన్నారు. భవన నిర్మాణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, లేని పక్షంలో తొలగించాలన్నారు.

కాంగ్రెస్‌వన్నీ అబద్ధపు హామీలే

- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు అరుణ

జడ్చర్ల టౌన్, మార్చి 6 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అబద్ధపు హామీలేనని, క్షేత్రస్థాయిలో ఏ ఒక్క హామీ అమలుకావడం లేదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆరోపించారు. నారీశక్తి వందన్ మహిళా స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోల సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జడ్చర్లలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. సమావేశంలో నేతలు చిత్తరంజన్‌దాస్, బాలత్రిపుర సుందరి, సాహితీరెడ్డి, అమర్‌నాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో మహిళలకు ప్రాధాన్యం

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 6 : ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలకు అత్యున్నత స్థానం కల్పించారని బీజేపీ నాయకులు డీకే అరుణ, జితేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన నారీశక్తి వందన్ కార్యక్రమానికి వారు హాజరై ప్రధాని సందేశాన్ని వర్చువల్‌గా మహిళలకు వినిపించిన అనంతరం వారు మాట్లాడారు.

డిజిటల్ మార్కెటింగ్‌లో రాణించాలి

పాలమూరు, మార్చి 6 : డిజిటల్ మార్కెటింగ్‌లో విద్యార్థులు ప్రతిభ కనబర్చాలని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్రం, ఐఏఎం కలకత్తా మేకింగ్ టైమ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మార్కెటింగ్ సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి నాగలక్ష్మి, వాసంతి పాల్గొన్నారు.

పశువులు బాగుంటే రైతు బాగున్నట్టే

దామరగిద్ద, మార్చి 6 : పశువులు బాగుంటే రైతులు బాగున్నట్టేనని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని క్యాతన్‌పల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.

గాలికుంటు నివారణ టీకాలు ..

కృష్ణ, మార్చి 6 : మండలంలోని తంగిడి గ్రామంలో పశువులకు బుధవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా 158 పశువులకు టీకాలు వేసినట్లు సిబ్బంది తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మాగనూరు, మార్చి 6 : రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మాగనూరు మండలం నేరేడుగం సమీపంలో చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు.. నేరడగానికి చెందిన రాజు (18) బుధవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు బైక్‌పై వెళ్తున్నాడు. ఈక్రమంలో మహ్మద్ తాహేర్ స్వగ్రామమైన మక్తల్‌కు వస్తుండగా నేరడగం సమీపంలోకి రాగానే రెండు బైకులు వేగంగా ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో రాజుకు కాలు విరిగి తలకు గాయాలు కాగా మహ్మద్ తాహేర్ కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం ఇద్దరినీ మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తాహేర్ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌లోని గాంధీ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఏఎస్సై మానాన్ తెలిపారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెల్లడించారు.

విషయ పరిజ్ఞానంతో ముందుకుసాగాలి

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మార్చి 6 : విద్యార్థులు విషయ పరిజ్ఞానంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వ యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాష్ట్రపతి, పీఎం, కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష నేతలుగా వ్యవహరించి పార్లమెంట్ హక్కులు, విధులు, బాధ్యతలను వివరించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజలచే ఎన్నుకోబడ్డారని, వాళ్లు అసెంబ్లీ, పార్లమెంట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయాలను పీఎం, సీఎం, అధికారులు అమలు చేస్తారన్నారు. అనంతరం మాక్ పార్లమెంట్‌లో ప్రతిభ కనబర్చిన వారిని అభినందించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంగారెడ్డి, డీవైఎస్‌వో వెంకటేశ్, నెహ్రూ యువకేంద్రం జిల్లా యువజన అధికారి కోటానాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సార్ ప్రజెంట్.. విద్యార్థులు ఆబ్సెంట్

- 5 తరగతులు.. ఏడుగురు విద్యార్థులు
- ఒక్కరు కూడా పాఠశాలకు రాని వైనం
- 2, 4వ తరగతిలో అడ్మిషన్లు నిల్
- ఇదీ మిడ్జిల్ మండలం మర్లబావి తండా ప్రభుత్వ పాఠశాల పనితీరు

విద్యార్థులు ఎవరూ హాజరుకాకపోవడంతో ఖాళీగా కూర్చున్న ఉపాధ్యాయుడు శివప్రసాద్

మిడ్జిల్, మార్చి 6 : విద్యా వ్యవస్థ గాడి తప్పుతున్నది. గిరిజన తండాల్లోని ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. విద్యార్థులు లేకున్నా ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. సర్కారు బడులను బలోపేతం చేయాలని సర్కారు చెబుతున్నా ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం మర్లబావితండాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సరిపడా విద్యార్థులు లేరు. మొత్తం 5 తరగతులకుగానూ ఏడుగురే విద్యార్థులు ఉన్నారు. 2వ, 4వ తరగతిలో అయితే ఈ ఏడాది అడ్మిషన్లు కాలేదు. దీంతో ఒక్క విద్యార్థి కూడా లేడు. ఒకటో తరగతిలో ముగ్గురు, 3వ తరగతిలో ఇద్దరు విద్యార్థులు, 5వ తరగతిలో ఇద్దరు విద్యార్థులు ఉండగా.. ఒకరు డ్రాపౌట్ అయ్యారు. అయితే రెండు, మూడ్రోజులుగా ఒక్క విద్యార్థి కూడా పాఠశాలకు హాజరుకావడం లేదు. బుధవారం ఎవరూ రాకపోయినా బడిలో ఉపాధ్యాయుడు శివ ప్రసాద్ ఒక్కడే విధులు నిర్వర్తించడం కనిపించింది. సమయానికి రావడం.. స్కూల్‌లో ఖాళీగా కూర్చోవడం.. సమయం ముగిశాక ఇంటికి వెళ్లడం పరిపాటిగా మారింది. తండాలోని విద్యార్థులు వివిధ కారణాలతో హాజరుకాలేదని ఆయన చెప్పారు. వచ్చే ఏడాదికి సైతం ఒకటో తరగతికి అడ్మిషన్ అయ్యేందుకు తండాలో ఒక్క విద్యార్థి కూడా లేడని చెప్పాడు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాను నిత్యం విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు. డిప్యూటేషన్‌పై వేరే స్కూల్‌కు పంపిస్తే వెళ్తానన్నాడు.

అక్రమ అరెస్టులను సహించేది లేదు

మహ్మదాబాద్ : పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

మహ్మదాబాద్, మార్చి 6 : సీఎం రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్‌లో ప్రజాదీవెన సభకు హాజరవుతున్న సందర్భంగా గండీడ్ మండలం బీఆర్ఎస్ నాయకులను బుధవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులు కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనమని ఉమ్మడి గండీడ్‌ల బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో భాగంగా ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకే సమావేశాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, పీఏసీసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ చైర్మన్ రాంరెడ్డిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో మహమ్మదాబాద్ పీఎస్‌ను ముట్టడిస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

ఇసుక అనుమతులు రద్దు చేయాలి..

మిడ్జిల్, మార్చి 6 : ప్రభుత్వం అనుమతుల పేరుతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటారనే నేపథ్యంలో బుధవారం ఎంపీపీతోపాటు బీఆర్ఎస్ నాయకులు బాలు, మల్లేశ్, శ్రీకాంత్, ఆంజయ్య తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యవారిపల్లిలో ఇసుక అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ధ్వజారోహణంతో అంకురార్పణ

రామలింగేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న భక్తులు

మక్తల్ టౌన్, మార్చి 6 : దత్తపీఠంలో ధ్వజారోహణ కార్యక్రమంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేసినట్లు జగద్గురు దత్తాత్రేయస్వామి మహాసంస్థాన పీఠం ఆలయకమిటీ సభ్యుడు దత్తప్ప తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వల్లభాపురంలోని దత్తాత్రేయస్వామి మహా సంస్థాన పీఠంలో మహాశివరాత్రి ఉత్సవాలు బుధవారం నుంచి 14వ తేదీ వరకు కనుల పండువగా నిర్వహిస్తామని చెప్పారు.

శివాలయంలో వార్షికోత్సవ పూజలు

దేవరకద్ర, మార్చి 6 : మండలంలోని పెద్ద గోప్లాపూర్ శ్రీ ఉమా రామలింగేశ్వరాలయంలో భక్తులు వార్షికోత్సవ పూజలు నిర్వహించారు. బుధవారం ఐదో వార్షికోత్సవం సందర్భంగా విఘ్నేశ్వరుడు, నవగ్రహాలకు పూజ, హోమాలు నిర్వహించారు.

రామలింగేశ్వరుడికి పూర్ణవైభవం

మూసాపేట, మార్చి 6 : మండల కేంద్రంలోని రామస్వామి గుట్టపై ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయానికి పూర్ణవైభవం తీసుకొచ్చేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఆలయకమిటీ సభ్యులు కోరారు. బుధవారం ఆలయం కొండపైకి బోరు మోటర్‌తో తాగునీటిని తీసుకొచ్చారు. స్వామికి కాశీ, త్రివేణి సంగమం నుంచి తీసుకొచ్చిన గంగాజలంతో అభిషేకం చేశారు.

విదేశాల్లో విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, మార్చి 6 : 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కన్యాకుమారి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి ఎంపికైన విద్యార్థులకు రెండు విడుతలుగా రూ.20లక్షల ఆర్థికసాయం అందిస్తామన్నారు. డిగ్రీ పరీక్షల్లో కనీసం 60శాతం మార్కులు సాధించి, గుర్తింపు పొందిన విదేశీ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొంది ఉండాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు telangana epass.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నేడు 'చలో ఉస్మానియా'

పాలమూరు, మార్చి 6 : యూనివర్సిటీ పరిధిలోని కాంట్రాక్ట్ అధ్యాపకులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం చలో ఉస్మానియా యూనివర్సిటీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పీయూ కాంట్రాక్ట్ లెక్చరర్లు బుధవారం ప్రకటనలో తెలిపారు. 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులు ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో జరిగే సదస్సుకు హాజరవుతారని పేర్కొన్నారు.

ధన్